(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 200 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 02-05 - 2026 పేజీలు : 6 Digital Edition



## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

**తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ**

**మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగిందన్న రాహుల్ గాంధీ**

**ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక**

**రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ**

**న్యూఢిల్లీ,మే 01**

వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు.

మిగతాది 2లో...




# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు

**ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి పూర్వ వైభవం**

**విద్యుత్ చార్జీలు పెంచలేదు..ఇకముందు పెంచబోం**

**కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 'పేదల సేవ'లో సిఎం బాబు**



**విజయవాడ,మే 01**

రాష్ట్రాభివృద్ధి కోసం రాత్రిపగలు కష్టపడుతున్నామని, పేదల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి.. కష్టాన్ని మరిచిపోతున్నట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, ఏపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మిగతాది 2లో...




## వడివడిగా పోలవరం

**2027 జూన్ నాటికి పూర్తయ్యేలా కేంద్రం ప్రణాళిక**

**తాజాగా మరో రూ.3,300 కోట్ల నిధుల విడుదలకు అంగీకారం**

**ఢిల్లీలో కేంద్రజలశక్తి కార్యదర్శితో ఏపి సిఎస్ తదితరుల భేటీ**




## 80కిలోమీటర్లు దాటితే దొరికిపోతారు!

**ఏపీలో ప్రైవేట్ బస్సుల ప్రమాదాలపై ప్రభుత్వం సీరియస్**

**ట్రావెల్స్ బస్సులకు గంటకు 80 కిలోమీటర్ల వేగ పరిమితి**

**జీపీఎస్ ద్వారా బస్సుల వేగాన్ని పర్యవేక్షిస్తున్న రవాణా శాఖ**

**అధికారుల చర్యలతో ట్రాక్‌లోకి వస్తున్న ట్రావెల్స్ యాజమాన్యాలు**



## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

**ఆగివున్న లారీని వేగంగా ఢీకొన్న కారు**

**ఆరుగురు అక్కడిక్కడే మృతి.**

**మృతులంతా యాదగిరిగుట్టు వెళ్లి వస్తుండగా ప్రమాదం**

**హైదరాబాద్,మే 0**

శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

2లో...

## అమరావతికి నిధుల కేటాయింపుపై సజ్జల ఆగ్రహం

**అమరావతి పనుల కోసం రూ. 2,400 కోట్ల నిధుల మంజూరు**

**భవనాల అలంకరణకు ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని మండిపాటు**

**సొంత ప్రయోజనాల కోసం చంద్రబాబు నిధులు మళ్లిస్తున్నారని ఆరోపణ**



**అమరావతి మే 01**

అమరావతి అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర కేబినెట్ దాదాపు రూ. 2,400 కోట్ల నిధులు మంజూరు చేయడంపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు

2లో...

## విశాఖ ఉక్కుకు రూ. 8,097 కోట్లు

**అదనపు ప్యాకేజీకి కేంద్రం సిద్ధం!**



**ఇప్పటికే తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందించిన కేంద్రం**

**రెండో దశ ప్యాకేజీ ఫైల్ ను ఇప్పటికే క్లియర్ చేసిన కుమారస్వామి**

**విశాఖ ప్లాంట్ లో గణనీయంగా పెరిగిన ఉత్పత్తి, అమ్మకాలు**

**న్యూఢిల్లీ,మే 01**

ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కి, ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రెండో విడత ఆర్థిక ప్యాకేజీని ప్రకటించనుంది. గత ఏడాది అందించిన రూ. 11,440 కోట్ల సాయానికి అదనంగా, ఇప్పుడు మరో రూ. 8,097 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ఉక్కు శాఖ రంగం సిద్ధం చేసింది.

మిగతాది 2లో...

## సమ్మెకాలానికి జీతం

**మూడ్రోజుల ఆర్టీసీ కార్మికుల సమ్మెలో పెట్టిన కేసుల ఎత్తివేత**

**ఆర్టీసీ సంఘాలకు సిఎం రేవంత్ హామీ**



**హైదరాబాద్,మే 01 న్యూస్):** రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని.. అలాగే, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని కార్మిక సంఘాల ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల నేతల అభ్యర్థనపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సమ్మె కాలానికి 3 రోజుల వేతనం ఇచ్చేందుకు, కేసుల ఎత్తివేతకు అంగీకరించారు. ఈ మేరకు సమ్మె కాలంలో వేతనం,

మిగతాది 2లో...

## పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు

**: మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం...**



**నంద్యాల మే 1 :**ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి నాయకులను, సోషల్ మీడియా కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులతో వేధిస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం తన రాజకీయ అవసరాలకు వాడుకుంటోందని ఆయన మండిపడ్డారు.

మిగతా 2లో...

## విద్యాశాఖలో లోకేశ్ మార్క్...

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫలితాలతో వినూత్న ప్రచారానికి శ్రీకారం**

**సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు**

**రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేశ్**

**స్కూల్ వస్తువులపై నేతల ఫొటోలు, పార్టీ రంగులు ఉండవన్న మంత్రి**



**అమరావతి మే 01**

ఏపీ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దే

మిగతాది 2లో...

# 80కిలోమీటర్లు దాటితే దొరికి పోతారు!



### ఏపీలో ప్రైవేట్ బస్సుల ప్రమాదాలపై ప్రభుత్వం సీరియస్

### ట్రావెల్స్ బస్సులకు గంటకు 80 కిలోమీటర్ల వేగ పరిమితి

**అమరావతి మే 01**

ఏపీలో ఇటీవల జరిగిన వరుస ప్రైవేట్ బస్సు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రవాణా శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల అతివేగానికి కళ్లెం వేయడమే లక్ష్యంగా, జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టంగా అమలు చేస్తున్నారు. ఇకపై ఏ ట్రావెల్స్ బస్సు అయినా గంటకు 80 కిలోమీటర్ల వేగాన్ని మించి ప్రయాణించడానికి వీల్లేకుండా నిబంధనలను కఠినతరం చేశారు.రాష్ట్రంలో ఆలిండియా టూరిస్ట్ పర్మిట్ (ఏఐటీపీ) కింద సుమారు 1800 బస్సులు రిజిస్టర్ కాగా, ఇప్పటివరకు 1,660 బస్సులకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అనుసంధానం చేశారు. ఈ టెక్నాలజీ ద్వారా ఏ బస్సు ఎక్కడ, ఎంత వేగంతో ప్రయాణిస్తుందో అధికారులు తమ కంట్రోల్ రూమ్ నుంచే పర్యవేక్షిస్తున్నారు. ఏదైనా బస్సు 80 కిలోమీటర్ల వేగ పరిమితిని ఉల్లంఘించినట్లు జీపీఎస్ ద్వారా నిర్ధారణ అయితే, అధికారులు తక్షణమే ఆ బస్సును సీజ్ చేస్తున్నారు. అనంతరం ఆ బస్సును ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌కు (ఏటీఎస్) తరలించి, దాని స్పీడ్ లిమిట్ పరికరం పనితీరును క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘనలు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు.

ఈ పర్యవేక్షణ కేవలం ఏపీ సరిహద్దులకే పరిమితం కాలేదు. ఉదాహరణకు విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు తెలంగాణలో ప్రయాణిస్తున్నప్పటికీ, దాని వేగాన్ని ఏపీ రవాణా శాఖ అధికారులు ట్రాక్ చేస్తారు. గతంలో మోటారు వాహన చట్టం ప్రకారం బస్సుల్లో స్పీడ్ లిమిట్ పరికరాలు ఉన్నప్పటికీ, చాలా ట్రావెల్స్ యాజమాన్యాలు వాటిని పనిచేయకుండా చేసి అతివేగంతో బస్సులను నడిపేవారు. ఈ సమస్యను అధిగమించడానికే ప్రభుత్వం జీపీఎస్ ట్రాకింగ్‌ను తప్పనిసరి చేసింది.రవాణా శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం బస్సుల కదలికలను గమనిస్తున్నారు. అధికారుల కఠిన వైఖరి, బస్సులను సీజ్ చేస్తుండటంతో ట్రావెల్స్ యాజమాన్యాలు నిబంధనలు పాటించడం మొదలుపెట్టాయి. దీంతో చాలా బస్సులు పరిమిత వేగంతోనే నడుస్తుండటంతో, రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమవుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యాశాఖలో లోకేశ్‌మార్క్...

**మొదటిపేజీ తరువాయి**

లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలతో ప్రముఖ దినపత్రికల్లో పూర్తి పేజీ ప్రకటనలు ఇవ్వడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

సాధారణంగా ప్రభుత్వ ప్రకటనలంటే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల ఫొటోలు, ప్రభుత్వ నినాదాలతో నిండి ఉంటాయి. కానీ, ఈ ప్రకటనలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. వీటిలో ఎక్కడా సీఎం చంద్రబాబు నాయుడు గానీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫొటోలు గానీ కనిపించవు. కేవలం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలు, వారు చదివిన ప్రభుత్వ పాఠశాలల వివరాలను మాత్రమే ప్రముఖంగా ప్రచురించారు. "ప్రభుత్వ విద్యాలయాలు సగర్వంగా నిలబడి" అనే ఆత్మవిశ్వాసం మినహా ఎలాంటి రాజకీయ ప్రచార ఆర్భాటాలకు తావివ్వలేదు. ఈ విధానం ద్వారా విద్యార్థుల ప్రతిభకే అసలైన గుర్తింపు ఇస్తున్నామనే స్పష్టమైన సందేశాన్ని ప్రభుత్వం పంపింది.

రాజకీయాలకు దూరం.. మహనీయులకు దగ్గర

విద్యా రంగాన్ని రాజకీయ రంగులకు దూరంగా ఉంచాలనేది తన ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే స్పష్టం చేస్తున్నారు. ఈ ఆలోచనకు అనుగుణంగానే ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' అని, విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమానికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని నామకరణం చేశారు. అదేవిధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిప్రదాతల పేర్లను ఇతర పథకాలకు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

అంతేగాక విద్యార్థులకు అందించే పుస్తకాలు, దుస్తువులు, ఇతర వస్తువులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు గానీ, కూటమి ప్రభుత్వ రంగులు గానీ ముద్రించవద్దని లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా విద్యాశాఖను నడపాలని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా "అమ్మలా శిక్షణ, నాన్నలా రక్షణ" అందిస్తామని, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఈ ప్రకటనల ద్వారా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ చర్యల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను నిలపాలన్న మంత్రి లోకేశ్ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

# పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు

**మొదటిపేజీ తరువాయి**

శుక్రవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన విమర్శలు సంచలనంగా మారాయి.

మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ...జనవరి 31న జరిగిన ఒక ఘటనపై తనపై ఏకంగా 32 కేసులు నమోదు చేశారని, తాజాగా పులివెందుల, వేంపల్లిలో మరిన్ని కేసులు పెట్టారని అంబటి తెలిపారు. వైసిపి మీడియా ఇన్చార్జి పూడి శ్రీహరి విషయంలో కోర్టు బెయిల్ ఇచ్చినా, మళ్లీ ఇతర ప్రాంతాల్లో అరెస్టులు చూపిస్తూ మానసిక హింసకు గురిచేస్తున్నారని ఆరోపించారు. "ప్రభుత్వాలు శాశ్వతం కాదు.. పోలీసు అధికారులు కొందరు రాజకీయ నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం మానుకోవాలి. చట్టవ్యతిరేక పనులకు పోలీసులను ఉపయోగించడం సరికాదు," అని ఆయన పోలీసులను హెచ్చరించారు. భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని, అప్పుడు చట్టపరమైన పరిణామాలు ఉంటాయని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని, జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, ప్రతిపక్షాలపై కక్ష సాధింపునకే ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం చెందిందన్నారు.

రాష్ట్రంలో నెలకొన్న ఇంధన కొరతకు చంద్రబాబు, లోకేష్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. హోల్‌సేల్ వ్యాపారులకు, కాంట్రాక్టర్లకు రిటైల్ బంకుల్లో ఇంధనం ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇవ్వడం వల్లే సాధారణ ప్రజలకు కొరత ఏర్పడిందని అన్నారు.ఈ జీవోను కేంద్ర ప్రభుత్వం కూడా తప్పుబట్టిందని, కేవలం కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుందని ఆరోపించారు. "చంద్రబాబు నాయుడు లేదా నారా లోకేష్ జన్మలో అమరావతి పూర్తి కాదు. ఎన్ని జన్మలెత్తినా అది సాధ్యం కాని పని. అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజలు గమనిస్తున్నారని అమరావతి రాజధాని నిర్మాణంపై అంబటి సంచలన వ్యాఖ్యలు చేశారు. " ఎన్నికల సమయంలో ప్రజలను దేవుళ్లుగా కొలిచే వారు, గెలిచిన తర్వాత కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరికి పాల్పడుతున్నదని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు తామే చేశామని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అదానీ డేటా సెంటర్ యొక్క పేరు మార్చి గూగుల్ సెంటర్ ప్రారంభిస్తున్నామని చెప్పడం గమనించాలన్నారు. అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, ఆ కంపెనీ సంబంధిత మాటలు మాట్లాడాలని, ఐతే ఈ కూటమి నేతలు నారా లోకేష్ అసందర్భ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 2 సంవత్సరాలు పూర్తి ఐనా ప్రజలకు చేసిన మంచి ఏమీలేదని, కేవలం వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఒకటవ తేదీ వస్తే అంతా హడావుడి చేస్తూ కెమెరాల మధ్య డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తను హైదరాబాద్ నిర్మించానని చెబుతుంటే ఆయన తనయుడు లోకేష్ అమ్మఒడి పథకం తన మదిలో మెదిలిన పథకం అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వీరు ప్రజలకు చెప్పినవి అనేకం, చేసేవి శూన్యం అని ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు ప్రశ్నించే సరికి రాష్ట్రంలో ఎదో ఒక చోట వైసిపి నేతలపై దాడులు కేసులు నమోదు చేసి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎల్లప్పుడూ కాలం మీవైపు ఉండదు, మళ్లీ గాలి మారుతుందని నూటికి నూరు శాతం మావైపు ఉంటుంది, మూడు సంవత్సరాల తర్వాత వైసీపీ అధికారంలోకి వస్తుంది అపుడు టీడీపీ నేతల పరిస్థితి ఎలావుంటుందో ఒక్కసారి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. గ్రామాల్లో ఒకరిపై ఒకరికి చిచ్చులు పెడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.

# విశాఖ ఉక్కుకు రూ. 8,097 కోట్లు

**మొదటిపేజీ తరువాయి**

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ ప్యాకేజీకి సంబంధించిన ఫైల్‌ను ఇప్పటికే క్లియర్ చేశారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనను ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపించారు. ఆర్థిక శాఖలోని వ్యయ విభాగం దీనికి పచ్చజెండా ఊపిన వెంటనే, ఈ అంశం తుది ఆమోదం కోసం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుంది. తొలి దశలో అందించిన సాయం తరహాలోనే, ఈ రూ. 8,097 కోట్లను కూడా ఈక్విటీ రూపంలోనే సమకూర్చాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ప్లాంట్‌పై రుణ భారం పడకుండా, మూలధనం పెరుగుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన సంప్రదింపులతో తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందింది. ఇందులో రూ. 10,300 కోట్లు ఈక్విటీగా, మిగిలిన రూ. 1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాల రూపంలో అందాయి. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి రావడంతో కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఉక్కు ఉత్పత్తి, అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఈ పురోగతి దీర్ఘకాలం పాటు కొనసాగాలంటే అదనపు నిధుల అవసరం ఉందని గుర్తించిన కేంద్రం, ఈ రెండో దశ ప్యాకేజీ ద్వారా ప్లాంట్‌ను పూర్తిస్థాయి లాభాల బాటలోకి తీసుకురావాలని భావిస్తోంది.

# రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

**మొదటిపేజీ తరువాయి**

ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు.వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్-టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు.నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

# సమ్మెకాలానికి జీతం

**మొదటిపేజీ తరువాయి**

కేసుల ఎత్తివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించారు. దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపించినందుకు సీఎంకి

కార్మిక సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఇటీవల తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. మూడు రోజుల పాటు సమ్మె చేశారు. దీంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపింది. చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించారు.

# అమరావతికి నిధుల కేటాయింపుపై సజ్జల ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి**

కేబినెట్ నిర్ణయాలు విచిత్రంగా ఉన్నాయని, ఇవి కేవలం చంద్రబాబు గారి 'సంపద సృష్టి' కోసమే తప్ప ప్రజల కోసం కాదని ఆయన ఆరోపించారు. సచివాలయ భవనాల గ్లాస్ క్లాడింగ్ వంటి పనుల కోసం రూ. 2,400 కోట్లకు పైగా కేటాయించడమేంటని సజ్జల విస్మయం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని కేవలం భవనాల అలంకరణకే ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు.

ఒకవైపు రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్వహణకు నిధులు లేవని చెబుతూ వాటిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్న ప్రభుత్వం, మరోవైపు రాజధాని భవనాల కోసం వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. అమరావతిని 'భ్రమరావతి'గా అభివర్ణిస్తూ, చంద్రబాబు తన సొంత ప్రయోజనాల కోసం కృష్ణా నదిలా నిధులను అక్కడికి మళ్లిస్తున్నారని ఎద్దేవా చేశారు. భూములు దోచుకునే బరితెగింపు పెరిగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వడివడిగా పోలవరం

### 2027 జూన్ నాటికి పూర్తయ్యేలా కేంద్రం ప్రణాళిక

### తాజాగా మరో రూ.3,300 కోట్ల నిధుల విడుదలకు అంగీకారం

### ఢిల్లీలో కేంద్రజలశక్తి కార్యదర్శితో ఎపి సిఎస్ తదితరుల భేటీ

**న్యూఢిల్లీ,మే 01:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వరప్రదాయిని, జీవనాడి అయిన పోలవరం బహుళార్థసాధక ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రాజెక్టు నిర్మాణ గడువును 2027 జూన్ నాటికి ఖరారు చేయడంతో పాటు, నిధుల కొరత లేకుండా భారీ కేటాయింపులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర జలశక్తి శాఖ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చేందుకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఇప్పటికే రూ.2,300 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, తాజాగా మరో రూ.3,300 కోట్ల అదనపు నిధుల మంజూరుకు అంగీకరించింది. ఈ నిధులను వచ్చే సెప్టెంబర్ నాటికి విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనివల్ల ప్రాజెక్టు పనులతో పాటు పునరావాస కార్యక్రమాలు వేగవంతం కానున్నాయి.ప్రాజెక్టు పురోగతిపై శుక్రవారం న్యూఢిల్లీలో కీలక సమావేశం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, జల వనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు , ఇతర ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, ఎగువ రాష్ట్రాల అభ్యంతరాలు , ముంపు ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుతో, 194.6 టీఎంసీల పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించేలా తదుపరి కార్యాచరణను కార్యదర్శి కాంతారావు నిర్దేశించారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రెండో దశ భూసేకరణ , పునరావాస ప్యాకేజీ అమలుపై కూడా అధికారులు ఒక స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేశారు. ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావు స్వయంగా పోలవరం ప్రాజెక్టు ప్రాంతాలు , ముంపు గ్రామాల్లో పర్యటించారు. పనుల వేగాన్ని, బాధితులకు అందుతున్న పునరావాస సేవలను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ మద్దతుతో, దశాబ్దాల నాటి ఆంధ్రుల కల 2027 జూన్ నాటికి సాకారం కానుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు

**మొదటిపేజీ తరువాయి**

పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు.. బాధ్యతగా భావిస్తున్నామని చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. కార్మికుల కోసం లేబర్ అడ్డా నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్ అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. పని ఉంటే పనికెళ్తారు.. లేని రోజు లేబర్ అడ్డాల్లో నైపుణ్యం పెంచుకుంటారు. తొలి దశలో లేబర్ అడ్డాలు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ప్రస్తుతం మళ్లీ వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. 2027లో గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేస్తాం. ఆ తర్వాత కృష్ణా నదికి అనుసంధానిస్తాం. డిసెంబర్ నాటికి బందర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్-మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోంది. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఇప్పటి వరకు పెంచలేదు. ఎన్నికలయ్యే వరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం విధించిన ట్రూఅప్ ఛార్జీలను ట్రూడౌన్ చేశాం. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. ఇకపై ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలనే అడుగుతా. ఎమ్మెల్యే పనితీరు సరిగా లేకుంటే.. వారికి ఇంకొక ఛాన్స్ ఉండదు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. శ్రీసిటీ, తిరుపతి, అమరావతిలో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యం. నేర ప్రవృత్తి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారు. వైకాపా అధినేతకు మానసిక సమస్య ఉంది. ఒకసారి అవకాశమిస్తే అందర్నీ మోసం, నాశనం చేశారు. ప్రజావేదికను నిర్మిస్తే.. రెండు గంటల్లో కూల్చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. అమరావతిని శ్మశానం అని ప్రచారం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే.. రైతులు బంగారం పండించేవారు. నీటి ఎద్దడి ఉండేది కాదు. గొడ్డలి పార్టీకి మద్దతిచ్చేవారు ఒకసారి ఆలోచించుకోండి. బాబాయిని హత్య చేసి గుండెపోటు అన్నారు. మరుసటి రోజు నా చేతిలో కత్తి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని 'సాక్షి'లో రాశారు. విపక్షంలో ఉండేది వైకాపా కాదు.. గొడ్డలి పార్టీ అని చంద్రబాబు అన్నారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ కాదని.. కోడికత్తి, గొడ్డలి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. జగన్‌కు మానసిక సమస్య ఉందని సెటైర్లు గుప్పించారు. ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని.. అలా చేయడమే ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఆయన మానసిక పరిస్థితి అందరినీ మోసం చేయడమేనని.. ఆ తర్వాత మాట మార్చడమే పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు.

2019లో అధికారంలోకి వచ్చిన తొలి సమావేశంలోనే ప్రజావేదికను కూల్చేశారని ధ్వజమెత్తారు. రెండేళ్లు కష్టపడి కడితే.. రెండు గంటల్లోనే దానిని కూల్చేశారని మండిపడ్డారు. అమరావతి రాజధాని కావడంతో స్థానిక రైతుల దశా దిశ మారిపోయిందని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం తర్వాత అభివృద్ధి, ఆదాయంలో ముందుండేది కృష్ణా జిల్లా అని పేర్కొన్నారు. కార్మికుల కోసం అత్యాధునిక పనిముట్లతో తొలి దశలో 15 నగరాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను నిర్మిస్తామని ఉద్ఘాటించారు.

తొలి దశలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తామని చెప్పుకొచ్చారు. తానూ రైతు కుటుంబం నుంచే వచ్చానని.. వారి కష్టం తనకు తెలుసునని ప్రస్తావించారు. జగన్ హయాంలో ప్రజలు, నేతలు బయట తిరిగే పరిస్థితి లేదని పేర్కొన్నారు.ఏపీలో ప్రజలందరికీ మరో స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్డీఏదేనని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి సమావేశంలో ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలనే అడుగుతానని అన్నారు. ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేకుంటే.. వారికి మరోసారి సీటు ఇచ్చే ఛాన్స్ ఉండదని స్పష్టం చేశారు. పోలవరం కోసం కష్టపడి తాము 70 శాతానికి పైగా పనులు పూర్తి చేశామని.. అలాంటి ప్రాజెక్టును నాశనం చేసి.. జగన్ హయాంలో ఆ పనులు నిలిపివేశారని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

**(మొదటి పేజి తరువాయి)**

లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయి, నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీసారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు. మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరంతా యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

## విద్యుత్ భద్రతా వారోత్సవాలపై అవగాహన సదస్సు



కల్లూరు మే 1 ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి

ఈరోజున ది.01.05.2026 న కల్లూరు విద్యుత్ సెక్షన్ కార్యాలయము లో పెనుబల్లి విద్యుత్ సబ్ డివిజన్ సహాయ డివిజన్ ఇంజనీర్ సగ్గుర్తి రామారావు వారి అధ్యక్షతన జరిగిన విద్యుత్ భద్రత అవగాహన సదస్సులో విద్యుత్ సిబ్బంది కి విద్యుత్ ఉపకేంద్రములలో మరియు ఫీల్డ్ లో పనిచేయునప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రమాదములు జరిగినప్పుడు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించటం జరిగింది. అదే విధంగా విద్యుత్ వినియోగం మరియు విద్యుత్ వాడకం పై భద్రతా చర్యలపై వినియోగదారులకు కల్పించ వలసిన అవగాహన పై సిబ్బందికి సూచనలను ఇవ్వటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కల్లూరు విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ కె మహేంద్రబాబు మరియు సిబ్బంది పాల్గొనటం జరిగింది.

## చింతకాని గ్రామంలో మొక్కజొన్న పంట,ట్రాక్టర్ దగ్ధం.



చింతకాని మే 1 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

చింతకాని గ్రామానికి చెందిన దేశ బోయిన వెంకటేశ్వర్లు s/o పుల్లయ్య ట్రాక్టర్ దగ్ధం. మొక్కజొన్న బస్తాలు, సుమారు 10లక్షలు నష్టం వాటిల్లింది. ఇకనైనా పాలకులు కళ్లు తెరవండి. లారీలు రాక ట్రాన్స్పోర్ట్ కాక ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరిగితే రైతు ఆత్మహత్య లు జరిగే ప్రమాదముంది. ఈ సందర్భంగా రైతు తెలియజేశారు.

## పేరుకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం.. సజావుగా సాగని ధాన్యం కొనుగోలు.. రైతులు ఆవేదన



ఎంతో కొంత కాటాలు అయిన ధాన్యం కోసం లారీలు రాక రైతులు ఎదురు చూపులు, పైగా వాతావరణం లో మార్పులు

కల్లూరు మే 1 ప్రజా వేదిక న్యూస్ ప్రతిని

కల్లూరు మండల పరిధిలో దాదాపుగా అన్ని ధాన్యం కొనుగోలు సెంటర్లు పేరుకే ప్రారంభించారు కానీ కొన్ని సెంటర్లు కనీసం కాట మొదలు పెట్టలేదు, అటు తిరిగి చూసిన మిల్లర్లు కానీ అధికారులు కానీ ఎవరూ లేరు అని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భగభగ మండే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల రైతులు అనారోగ్య పాలవుతున్నారు. కల్లూరు మండలం లింగాల గ్రామంలో రైతుల ధాన్యాలు కాంటాలు ఏసి నాలుగు రోజులైనా లారీలు రాక పై వాతావరణం బాగోలేక రైతులు ఆవేదన చెందుతున్నారు, చెన్నూరు సొసైటీ పరిధిలో కొన్న దాన్యం, మరియు డీసీఎంఎస్ ద్వారా కోన్న ధాన్యం కాటాలు వేసి నాలుగు రోజులైనా సుమారు ఒక 10, 15 లారీల ధాన్యం రోడ్లపై ఉన్నాయి ఈ ధాన్యం తీసుకెళ్లమని ఎవరు చెప్పాలో అర్థం కాని అయోమయ స్థితిలో రైతులు ఉన్నారు, ఇంకా లింగాల గ్రామంలో సుమారు ఒక 70 లారీలు ధాన్యం ఉంటుందని, ఏ మిల్లర్స్ రావడం లేదని వర్షాకాలం సమీపించటంతో చెడు వర్షాలకు ఆరుకాలం పండించిన పంట పాడైపోతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరగా ధాన్యం కొనుగోలు చేసి రైతులని ఆదుకోవాలని అధికారుల కు కోరడం జరుగుతుంది



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ జన్మదిన వేడుకలు.





బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 1.

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలను బయ్యారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ..హరిప్రియ ప్రజల మనిషి అని,నిత్యం ప్రజల మధ్య ఉంటూ,ప్రజల పక్షాన పోరాడుతూ, ప్రజల మన్ననలు పొందుతూ రాబోయే రోజుల్లో ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తారని అన్నారు. హరిప్రియ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.అనంతరం టేకులపల్లిలో హరిప్రియ ఇంటికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,బానోతు మురళీకృష్ణ,బానోతు లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న,సర్పంచ్ అజ్మీర దేవోజి,అజ్మీరా సునీల్ నాయక్,జరుపల శ్రీను,దాసరి రాము, గంట రాము,రాయల్ రాజేష్,రేఖ యాకన్న,తొట్టి అనిల్,బైగల్ల వీరబాబు, లకావత్ మహేష్,గుగులోతు శోభన్ నాయక్,శ్రీకాంత్,లక్ పతి,యాకయ్య, కిరణ్,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో 140వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలు.

- తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు ఆధ్వర్యంలో.



చింతకాని మే 1 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో శుక్రవారం నాడు140వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తిర్లాపురం గ్రామపంచాయతీ కార్మికులు ఐతం సీత రాములు మరియు చాపలమడుగు సైదులు జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం, లేదా( మే డే ), ప్రతి సంవత్సరం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఇది కార్మికుల పోరాటాలు, త్యాగాలు మరియు ఐక్యతను స్మరించుకునే రోజు, అలాగే 8 గంటల పని విధానం కోసం కార్మికులు చేసిన చారిత్రక పోరాటాన్ని ఇది గుర్తు చేసుకునే రోజు.

చరిత్రలో 1886 మే 1న, అమెరికాలోని షికాగోలో కార్మికులు 8 గంటల పనిదినం కోసం చేసిన సమ్మె మరియు హేమార్కెట్ సంఘటనకు నివాళిగా ఈ రోజును జరుపుకుంటారు

ప్రాముఖ్యత అంటే ఇది శ్రామికుల హక్కులను, వారి కృషిని గౌరవించే రోజు. కార్మికుల ఐక్యతను ఇది చాటిచెబుతుంది.

భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో, మే 1న ప్రభుత్వ సెలవుదినంగా ఉంటుంది. ఈ రోజున కార్మిక సంఘాలు కవాతులు, సభలు మరియు ప్రదర్శనలు నిర్వహించి, కార్మికుల సమస్యలను, హక్కులను తెలియజేస్తాయి. కార్మికుల చెమట, త్యాగం వల్లే ప్రపంచం అభివృద్ధి పథంలో సాగుతుందని, వారి శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఈఅంతర్జాతీయ కార్మికుల దినోత్సవం గుర్తు చేస్తుందని తెలియపరిచారు .ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు, చాపల మడుగు సైదులు, ఐతం సీతరాములు, బల్లి చిన్న వీరయ్య, నాయుడు శ్రీనివాసరావు, గోగుల వెంకటేశ్వర్లు, మూడవ వార్డు సభ్యులు బల్లి రామకృష్ణ, ఐతం జోసెఫ్ , బెల్లంకొండ కళ్యాణ్, తుడుం వెంకటేశ్వర్లు, చాపల మడుగు పెద్దబ్బాయి,చాపల మడుగు నరేష్, నరాల వెంకటేష్, నాలుగో వార్డ్ సభ్యులు చాపలమడుగు మధు, కొమ్ము కోటయ్య, కొమ్ము చంద్రావు, అయితం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చు.

-శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య.





బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే1.

శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్ సీ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు.జిల్లా స్థాయిలో మొదటి, రెండవ, మూడవ స్థానాలను శ్రీ చైతన్య విద్యార్థులే సొంతం చేసుకుని సత్తా చాటారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు.శ్రీ చైతన్య పాఠశాల నుండి మొత్తం 133 మంది విద్యార్థులు ఎస్ఎస్ సీ పరీక్షకు హాజరు కాగా100 శాతం ఉత్తీర్ణత సాధించారు.127 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు,83 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు,51 మంది విద్యార్థులు 570 పైగా మార్కులు,26 మంది విద్యార్థులు 580 పైగా మార్కులు సాధించారు.బ్రాంచ్ యావరేజ్ 554 మార్కులుగా నమోదైంది.589 మార్కులు సాధించి జిల్లా టాపర్లుగా నిలిచిన ఉమ్మగాని రిషిత,బొల్లం అక్షయ లను ముఖ్య అతిథి శ్రీవిద్య గారు ఘనంగా సన్మానించారు.అలాగే 570 పైగా మార్కులు సాధించిన 51 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో 597 మార్కులతో స్టేట్ ఫస్ట్ ఖమ్మం ఒలంపియాడ్ బ్రాంచ్ విద్యార్థినికి రావడం గర్వకారణం.అదే స్ఫూర్తితో మహబూబాబాద్ బ్రాంచ్ విద్యార్థులు కూడా అద్భుత ఫలితాలు సాధించారు.బ్రాంచ్ యావరేజ్ 554 రావడం శ్రీ చైతన్య పాఠశాల నాణ్యతకు,నమ్మకానికి నిదర్శనం.చదువు అనేది కేవలం మార్కుల కోసం కాదు. అది మన ఆలోచనా విధానాన్ని మారుస్తుంది, జీవితాన్ని తీర్చిదిద్దుతుంది.క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన అలవడితే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు.విలువలతో కూడిన విద్యను అభ్యసించి దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి. తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెంచకుండా,వారి అభిరుచికి తగ్గ లక్ష్యాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలనీ సూచించారు.

ఈ కార్యక్రమంలో డీజిఎం చేతన్ మాధుర్, జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్స్ షేక్ మదార్, భార్గవి రెడ్డి,శ్రీ చైతన్య కాలేజ్ డీన్ వర్మ, లెక్చరర్లు రాజీవ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఇంటికి శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



చింతకాని మే 01 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు .

చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలోని శుక్రవారం నాడు మరీదు శీను పద్మ దంపతులు నూతన ఇంటి నిర్మాణం కొరకుశంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరై భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.."కొత్త ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసుకుంటున్న మీకు అభినందనలు. భూమాత ఆశీస్సులతో, మీరు నిర్మించబోయే ఇల్లు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు మరియు సిరిసంపదలతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను."ఈ సందర్భంగా ఇంటికి యజమానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గోగుల నరసింహారావు, బండి సైదులు, మరీదు మధు, రామ్ లక్ష్మణ్,గోగుల మల్లయ్య, మరీదు ఉపేందర్, చాపల మడుగు సైదులు, పోలంపల్లి అయ్యగారు, తాపీ మేస్త్రి వెంకటేశ్వర్లు, బంధువులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా శాంతినగర్‌లో సిపిఐ పార్టీ భారీ ర్యాలీ...



**ఎర్రచీరల్లో మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణ**

**అనంతగిరి మే 01 ప్రజావేదిక ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో మేడే సందర్భంగా శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీలో మహిళలు ఎర్ర చీరలు ధరించి పాల్గొని కోలాటం, డప్పుల ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు.గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీకి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి నాయకత్వం వహించారు.ఎర్రజెండాలు, నినాదాలతో గ్రామం అంతా కార్మిక ఐక్యతను ప్రతిబింబించేలా మారింది.ఈ సందర్భంగా బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతూ మేడే దినోత్సవం కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాల ప్రతీక అని అన్నారు. కార్మికుల శ్రమకు గౌరవం దక్కే సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్మికుల సంక్షేమం, కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.ర్యాలీ అనంతరం సమావేశం నిర్వహించి కార్మికుల సమస్యలు, హక్కులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రామికుల పండుగ మేడే



సూర్యాపేట : శ్రామికుల పండుగ మే డే అని ఏఐసీసీ మాజీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జమ్మిగడ్డలో ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ 327 ఆధ్వర్యంలో, మున్సిపల్ వాటర్ సప్లై , వర్కర్స్ ఆధ్వర్యంలో, సంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో, ఏపూర్ బస్టాండ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, మధు ట్రావెల్స్ ఆధ్వర్యంలో,ఖమ్మం క్రాస్ రోడ్డులో సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో, టీపీఈటీఎఫ్ ఆధ్వర్యంలో, కొత్తబస్టాండ్ లైట్ వెయిట్ మోటార్స్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో, కొత్త బస్టాండ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, లైట్ మోటార్ వెహికల్ న్యూ హై టెక్ బస్టాండ్ ఆధ్వర్యంలో, పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాలు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి ఉల్లా, కుమ్మిరకుంట్ల వేణుగోపాల్, అంజద్ అలీ, అబ్దుల్ రహీం, కక్కిరేణి శ్రీనివాస్,ఎలిమినేటి అభినయ్, చింతమల్ల రమేష్, ధరావత్ వీరన్న నాయక్, బైరు వెంకన్న గౌడ్, బాలు గౌడ్, బండారు వెంకన్న, శనగాని రాంబాబు,అన్నమయ్య రాము, నరేందర్ నాయుడు, కోడి శివ, పంతంగి దశరథ, చక్రయ్య గౌడ్, దిలీప్ రెడ్డి, వేములకొండ పద్మ, రెబల్ శ్రీను,నాగుల వాసు, రాపర్తి శ్రీను, దశరథ , సునీల్ రెడ్డి, బాలు గౌడ్,వీరమల్లు, రాము, వెంకన్న, సమ్మి, రఫి, తోట శ్రవణ్, రవి నాయక్, కాసాని పాపయ్య గౌడ్, మక్బుల్, బచ్చలకూరి సాయి కుమార్, విజయలక్ష్మి, ప్రసాద్, రమణ, శ్రీనివాస్, చంద్రశేఖర్ , శ్రీను, లింగయ్య, అంబేద్కర్, మనోజ్ రెడ్డి, పాపయ్య గౌడ్ , సూరి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు...

# జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

-మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి
మద్దతు ధరతో 2--3 రోజుల్లో కొనుగోలు పూర్తి
మద్దులపల్లి, నాగులవంచ, మధిర మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్
చింతకాని మే 01 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.



మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు.జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గం లోని చింతకాని మండల పరిధిలోని నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగుతుందని తెలిపారు.అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి పెరిగిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రవాణా, హమాలీ సంబంధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2--3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు.లి పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు.మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగొలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.లి అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలోలి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీరాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మే.డే వేడుకలు.

**బోనకల్ మే 1 ప్రజా వేదిక ప్రతినిధి: (తెల్లబోయిన సుమన్.)**

బోనకల్ ప్రపంచ కార్మిక దినోత్సవం మే.డే ను శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద జిల్లా మాజీ రైతుసంఘం అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ అధ్యక్షతన,తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా స్వర్గీయ నందమూరి. తారకరామారావు గారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ టి.ఎన్టి.యు.సి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న పారిశ్రామికవేత్తలకు వ్యతిరేకంగా పోరాడి, ఎందరో ప్రాణాలు కోల్పోయి, పరిమిత పనిగంటలను సాధించుకున్న మే ఒకటో తారీఖున కార్మికులందరూ మే.డే జరుపుకుంటారని,అన్నారు.



కార్మిక కర్షక రైతు సోదరులందరికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కార్మిక కర్షక రైతు సోదరుల కోసం తెలుగుదేశం పార్టీ జండా పై గుర్తునే రూపొందించార ని గుర్తు చేశారు. ప్రతి ఒక్క రాజకీయ పార్టీలో కార్మికుల కోసం అనుబంధ సంఘం ఉంటుందని, భద్రాచలంలోని ఐటిసి పేపర్ బోర్డులో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టిఎన్టియుసి యూనియన్ కొన్ని సంవత్సరాలుగ గెలుపు సాధించడం హర్షనీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్ మండల ఉపాధ్యక్షులు మరీదు. బరకయ్య మండల నాయకులు గంగుల శ్రీనివాసరావు,, రావూరి మంగయ్య,, కంచేటి వెంకటేశ్వర్లు సంద్ర ప్రసాద్, మామిళ్ళ కొండలరావు,గంగూరి రాఘవరావు ఆలేటి చంద్రయ్య, పర్సనబోయిన వీరన్న, తాటి సైదులు, కనపర్తి శిరీష మల్లెబోయిన రాములు, తదితరులు పాల్గొన్నారు.సుబ్బారావు దుబా భద్రాచలం దుగ్గి వెంకటేశ్వర్లు బూర్గుల అప్పచారి కోమ్మినేని సీతరాములు షేక్ నజీర్ ధారగాని ముత్యం కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదోపిడీ లేని సమాజం కోసం పోరాడాలి

-సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సీతారాములు

**నేలకొండపల్లి మే 1 ప్రజా వేదిక న్యూస్**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించి, కార్మిక అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జరిగిన సభలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు మాట్లాడారు ....శ్రమదోపిడీ లేని సమాజం కోసం ప్రతి కార్మికుడు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. చికాగో వీధుల నుండి మొదలైన కార్మిక ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత నేడు అందరిపై ఉందన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం ఎందరో ప్రాణత్యాగం చేసి సాధించుకున్న హక్కులను, నేటి ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.

కార్మిక చట్టాల్లో తీసుకొస్తున్న మార్పులు శ్రామిక వర్గానికి గొడ్డలి పెట్టు వంటివని,




అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు మరియు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీతారాములు మండిపడ్డారు. ఇప్పటికైనా కార్మికులు ఐక్యంగా ఉండి, హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు,ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శి లు భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వేంకటేశ్వర్లు సిపిఐ గ్రామ నాయకులు, వివిధ వృత్తులకు చెందిన కార్మికులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 141వ మేడే వేడుకలను విజయవంతం చేశారు.

## తిమ్మినేనిపాలెం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించారు.



**చింతకాని మే 1 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.**

చింతకాని మండల పరిధిలో తిమ్మినేనిపాలెం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించారు. దీని వల్ల గ్రామంలో ఉన్న గడ్డివాములు, మొక్కజొన్న పంట, మామిడి తోటలు దగ్ధం వాటిల్లింది. దీనివల్ల సుమారు పది లక్షల వరకు నష్టం కలిగిందని రైతులు వాపోయారు. ఈ మంటలు ఆర్పటానికి రెండు ఫైర్ ఇంజన్లు, తిర్లాపురం, సీతంపేట, నామవరం గ్రామాల నుండి వాటర్ ట్యాంకులు ద్వారా మంటలు ఆర్పారు. మా గ్రామానికి సాయం సహకారాలు అందించిన వారందరికీ గ్రామస్తులు అందరూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, తిమ్మినేనిపాలెం గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు, ఉప సర్పంచ్ బుచ్చిబాబు, తిమ్మినేనిపాలెం సెక్రెటరీ శశి, దమ్మలపాటి మాధవరావు,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరునోమాల గ్రామంలో ముమ్మరంగా బీటీ రోడ్ల ప్రారంభోత్సవాలు.

**బోనకల్ మే 1 ప్రజా వేదిక ప్రతినిధి: (తెల్లబోయిన సుమన్)**

ఈరోజు అనగా ది 1/5/2026 చిరునోముల చెరువు డొంక నుంచి ముష్టికుంట్ల గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు వేసే పనులు ప్రారంభించడం జరిగింది. మరియు చిరునోముల నుంచి వత్సవాయి వెళ్లే బోళ్ల డొంక బీటీ రోడ్డు జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించడం జరిగింది. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క త్వరగా పనులు మొదలు పెట్టాలని ఆదేశించడం జరిగింది గ్రామ పెద్దలు మాట్లాడుతూ పనులు ఇంత త్వరగా మొదలు పెడతారని అనుకోలేదు ఊహించిన దాని కంటే ముందుగానే బి.టీ రోడ్లు వేస్తున్నందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షుడు నరసయ్య శాస్త్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేష్ మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముష్టికుంట్ల గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మే.డే వేడుకలు.

**బోనకల్ మే 1 ప్రజా వేదిక ప్రతినిధి: (తెల్లబోయిన సుమన్):**

బోనకల్ మండల ముష్టికుంట్ల గ్రామంలో ప్రపంచ కార్మికుల 140వ దినోత్సవం సందర్భంగా 11 వ వార్డు నెంబర్ కొమ్మినేని నాగమల్లిక చేతుల మీదగా జండా ఆవిష్కరణ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు అర్షకులు శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీపీఎం పార్టీ గ్రామ సెక్రెటరీ దొప్ప కొరివి వీరభద్రం మాజీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ హస్సన్ మాజీ సర్పంచ్ బంధం వెంకట్రాజ్యం మధిర డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కొంగర వెంకటనారాయణ 11 వా వార్డు సభ్యులు కొమ్మినేని నాగమల్లి 9 వార్డు నెంబర్ కొమ్ము యశోద పార్టీ నాయకులు పండగ ఆదినారాయణ పిల్లలమర్రి అప్పారావు పండగ సుబ్బారావు దుబా భద్రాచలం దుగ్గి వెంకటేశ్వర్లు బూర్గుల అప్పచారి కోమ్మినేని సీతరాములు షేక్ నజీర్



ధారగాని ముత్యం కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## చిరుననోముల గ్రామంలో మే.డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



**బోనకల్ మే 01 ప్రజావేదిక ప్రతినిధి (తెల్లబోయిన సుమన్)**

చిరునోమల గ్రామంలో ప్రపంచ కార్మికుల 140 వ దినోత్సవం రెండు చోట్ల సిపిఎం పార్టీ సీనియర్ నాయకుల చేతుల మీదుగా వేమ రామయ్య ఏడవ వార్డు నెంబర్ అల్లిక రంగయ్య చేతుల మీదగా జండ ఆవిష్కరణ జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు నిమ్మ తోట కానా మాజీ ఎంపీటీసీ నీలకంఠ రాము కార్మికులు పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కొత్తపేట జిపిలో తాగునీటి సమస్య తీర్చడానికి నూతన బావి తవ్వడానికి స్థల పరిశీలన.

-సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 1.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజల నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని మరో నూతన బావిని తవ్వించడానికి

సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్ర రావు,వార్డు సభ్యులు బొమ్మకంటి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కారిబోతుల రామ్మూర్తి,తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వర రావు, సిపిఎం గ్రామ కార్యదర్శి బల్లెం ఆనందరావు,పంచాయతీ కార్యదర్శి జక్కి రఘువీర్,బత్తిని సర్వయ్య,పేరెల్లి నరసయ్య,మరికంటి శ్రీను,దార రఘుపతి,చల్లా రాజు,అవిరినేని వెంకటేశ్వరరావు,బుర్ర దుర్గారావు, తిప్పారపు మల్లేష్,దేశిని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల,ప్రతిభకు పట్టం,ఆర్యవైశ్య,సంఘం, సన్మానం,ప్రతిభావంతులకు బహుమతులు



బోనకల్, మే 01 ప్రజావేదిక ప్రతినిధి (తెల్లబోయిన సుమన్)

బోనకల్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించి నగదు బహుమతులు అందజేశారు.సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచే లక్ష్యాన్ని ఏర్పరుచుకుని కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచడం, వారిని మరింత ఉత్సాహపరచడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎల్లప్పుడూ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోణతాలపల్లి పార్ధ సాయి అన్వేష్, చవట వెంకటరమణ కౌశిక్, సుగ్గల కీర్తన శ్రీ అన్షితలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేద్దాం.

-నందగిరి వెంకటేశ్వర్లు పిలుపు.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 1.**

చికాగో అమరవీరుల రక్తంతో ప్రజ్వరిల్లిన పోరాటం నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రతిఘటన పోరాటం రూపం తీసుకున్నదని ఆ వీరుల వెలుగులో ఉద్యమాన్ని నిర్మించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మే ఒకటో తేదీన వెంకట్రాంపురం దొరన్న స్మారక భవనంపై,ఇర్సులాపురం గ్రామాలలో ఎర్రజెండాలను ఎగరేశారు.

ఈ సందర్భంగా నందగిరి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం అంటున్న భారత దేశ పాలకవర్గాలు రాష్ట్ర



పాలకవర్గం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని అన్నారు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లను తీసుకొచ్చారని ఇవి కార్మిక వర్గానికి మరణ శాసనం అని అన్నారు.బ్యాంకింగ్ రంగాన్ని ఎల్ఐసి రంగాన్ని, బిఎస్ఎన్ఎల్ రంగాన్ని అందులో పని చేసే ఉద్యోగులని తీసివేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి చూస్తున్నరన్నారు అన్నారు.పని గంటలు తగ్గించాలని వేతనాలు పెంచాలని కార్మికుల బతుకులకు భరోసా ఇవ్వాలని ప్రతి కార్మికునికి సకల సౌకర్యాలు కల్పించాలని పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.మే డే స్ఫూర్తిగా కార్మిక వర్గం రైతాంగం పోరాటాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆయా గ్రామాల్లో ఎర్రజెండా ఎగరేసి చికాగో అమరవీరుల ఔన్నత్యాన్ని చాటారని అన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రుల మురళి,నందగిరి సత్యం,బొల్లం సోమక్క,బండి ప్రభాకర్, పోలేబోయిన సతీష్,దిడ్డి లింగయ్య, కొండ సాయమ్మ,కొక్కు లక్ష్మి,బచ్చలి రత్న,మాలోత్ బిక్షం,అజ్మీర తేజ,భుక్య సేవ్య,బంగారి కృష్ణ,వేణు,బానోతు రాముడు,లక్కం చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు

సూర్యాపేట: జిల్లా కేంద్రంలో మేడే సందర్భంగా శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంఘాల ఆధ్వర్యంలో పలువురు జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి అమ్మకాలు వినియోగం కేసుల్లో ఉన్నవారికి కౌన్సిలింగ్.

– సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్.

గంజాయి రవాణా, సరఫరా కేసుల్లో నిందితులుగా ఉన్నవారికి, వినిపిస్తున్న వారికి తల్లిదండ్రుల సమీక్షలో ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు హాజరై నిందితులను ఉద్దేశించి మాట్లాడి, గంజాయి వినియోగం వల్ల జరుగుతున్న అనర్ధాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి వినియోగిస్తున్న వారికి పోలీస్ స్టేషన్ నందు డాక్టర్ల సహాయంతో మూత్ర పరీక్షలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ గారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాలల రక్షణ డ్రగ్స్ నిర్మూలనపై పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగానే గంజాయి రవాణా వినియోగం కేసుల్లో ఉన్న వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని డాక్టర్ల సహాయంతో మూత్ర పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ గంజాయి వినియోగించడం వల్ల మత్తులో ఆలోచన విధానం కోల్పోయి నేరాలకు, అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, అనారోగ్యం బారిన పడుతూ భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. కావున ఈ గంజాయిని మన సమాజం నుండి లేకుండా చేయాలి మన పిల్లలను మన సమాజాన్ని ఈ గాంజాయి మత్తు నుండి కాపాడుకోవాలని తెలిపారు. గంజాయి వినియోగించిన సరఫరా చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సంబంధ కేసుల్లో ఉన్న వ్యక్తులపై పోలీస్ శాఖ పటిష్టంగా నిఘా ఉంచిందని, కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని అన్నారు. ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం వీరుపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ గంజాయి వినియోగం, రవాణా కేసుల్లో చిక్కుకుంటే గరిష్టంగా 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష జరిమానా పడుతుందని తెలిపారు, ఇలాంటి వారిపై పోలీస్ స్టేషన్ల నందు హిస్టరీ సీట్స్ నమోదు చేస్తామని ఐదు లక్షల వరకు బైండోవర్ చేస్తామని పిడి ఆక్ట్ నమోదు చేసి రెండు సంవత్సరాలు జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. మార్పు రావాలని గంజాయి సంబంధించిన సమాచారాన్ని పోలీసువారికి అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ గారు కోరారు. దీనికి అలవాటుపడి వారిలో మార్పు తేవడానికి పునరావాసం, సత్ప్రవర్తన డి అడిక్షన్ కేంద్రాలకు పంపడం జరుగుతుంది అన్నారు. డ్రగ్స్ గంజా లాంటి వాటిని ఇకముందు వినియోగించాలని, రవాణా చేయమని, నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని, సత్ప్రవర్తనతో ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పట్టణ ఎస్ఐలు ఏడుకొండలు, శివతేజ, మహేందర్ నాథ్, సాయిరాం, వెంకన్న, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఎస్సైలు శ్రీకాంత్ గోపికృష్ణ పోలీసు సిబ్బంది ఉన్నారు.